01 page 6_01 page 6.qxd 05-09-2026 AM 12:06 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
5 సెప్టెంబర్ 2026 శనివారం పేజీలు 4

# ప్రజల నుంచి మా ప్రభుత్వానికి వంద మార్కులు: మంత్రి టీజీ భరత్

**కర్నూలు, హాస్పిటల్ సెప్టెంబర్ 4: ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు 10వ వార్డులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు సేకరించామని, ప్రజలు ప్రభుత్వానికి వంద మార్కులు ఇచ్చారని చెప్పారు. చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన కొత్త లబ్ధిదారులకు త్వరలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. కర్నూలులో డ్రైనేజీ, విద్యుత్, రహదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. హైకోర్టు బెంచ్‌పై ఆందోళన అవసరం లేదు: మంత్రి కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై అడ్వకేట్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని వ్యక్తిగతంగా కలిసి కోరగా, కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుందని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కూడా ఈ విషయంపై స్పష్టత ఇచ్చారని పేర్కొన్నారు. చిన్న మట్టి విగ్రహాలతో వినాయక చవితి జరుపుకోవాలి కర్నూలులో వర్షాలు ఆశించిన స్థాయిలో లేక నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వినాయక చవితి వేడుకల్లో ప్రజలు సహకరించాలని మంత్రి టీజీ భరత్ కోరారు. పెద్ద విగ్రహాలకు బదులుగా చిన్న పరిమాణంలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిన్న మట్టి విగ్రహాల



నిమజ్జనంతో నీటి వినియోగం తగ్గుతుందని, అవసరమైతే ఇంటి వద్దే నిమజ్జనం చేసుకోవచ్చని తెలిపారు. తాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రజలు పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే.. ప్రభుత్వ లక్ష్యం..!

**: అర్జీలను స్వయంగా స్వీకరించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్**

**నంద్యాల సెప్టెంబర్ 04 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశాలు



జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... "ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడటమే మా ప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో ఉంటాం" అని హామీ ఇచ్చారు.

## తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవడమే ప్రభుత్వం లక్ష్యం

**: ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 04, ప్రభాత వార్త :రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు అండగా ఉంటూ, నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి, ఆ హామీని నిలబెట్టుకునే విధంగా దొర్నిపాడు 16వ బ్లాక్ నుంచి కేసీ కెనాల్ ద్వారా తాగునీటిని విడుదల చేయించడం జరిగిందని, ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన సీఎం, మంత్రులు, కలెక్టర్ లకు ప్రత్యేక ధన్యవాదములని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం దొర్నిపాడు 16 వ బ్లాక్ నుండి కె సి కెనాల్ ద్వారా నీటి ప్రవాహన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం16వ బ్లాక్ వద్ద 542 క్యూసెక్కులు, 24వ బ్లాక్ వద్ద 200 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని, ఇప్పటికే ఈ ప్రవాహం 27వ బ్లాక్ వరకు చేరిందన్నారు. ఈ నీరు పంటల సాగు కోసం కాదని, కేవలం తాగునీటి అవసరాల కోసమేనని ప్రజలు, రైతులు గుర్తించాలన్నారు. ఒక్క చుక్క నీరు కూడా వృథా కాకుండా గ్రామాల్లోని చెరువులు, కుంటలను ముందుగా నింపాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. రాబోయే రోజుల్లో వర్షాలు కురిసి నీటి మట్టం పెరిగితే, తప్పకుండా వ్యవసాయానికి కూడా నీరందేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన.. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి.. అధికారులకు మంత్రి ఆదేశం**

**బనగానపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాత వార్త :** సామాన్య ప్రజానీకం నుంచి వచ్చే వినతులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్జీలను స్వీకరించిన అనంతరం సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు. న్యాయబద్ధమైన సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలను మంత్రి స్వయంగా విని, వెంటనే స్పందించడంపై బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి మంత్రి చూపిన చొరవ పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు తరలివచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం

**- జిల్లాలో 36 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః** జిల్లా సర్వోన్నత అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ కర్నూలు జిల్లాలో 36 మంది ఉపాధ్యాయులను 2026 సంవత్సరంకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది. డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి జిల్లా సర్వోన్నత అధికారిచే అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన వారి జాబితాను సంబంధిత ఉప విద్యాధికారులకు, మండల విద్యాధికారులకు పంపడం జరిగిందనాన్నరు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు ఐదవ తేదిన ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం సునయన అడిటోరియం నందు జిల్లా సర్వోన్నతాధికారిచే జరుగు అవార్డు ప్రధాన కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరుకావాల్సిందిగా తెలియజేశారు.

## ఘనంగా శ్రీకృష్ణ.. జయంతి వేడుకలు

**కర్నూలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలను శ్రీకృష్ణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సి.క్యాంపు సెంటర్ నుంచి నంద్యాల చెక్‌పోస్టు వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవాలయం వరకు నిర్వహించిన ర్యాలీ భక్తిశ్రద్ధలతో సాగింది. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన శ్రీకృష్ణుడి వాహనానికి యాదవులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటాలు, చెక్కభజనలు, ఆటపాటలతో భక్తులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ మార్గమంతా శ్రీకృష్ణ నామస్మరణతో సందడి నెలకొంది. అనంతరం శ్రీకృష్ణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ పెద్దలు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఐదు వేల సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్న మహనీయుడని పేర్కొన్నారు. యాదవులు సామూహికంగా, సమిష్టిగా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో యాదవులు రాజకీయంగా ఐక్యంగా ఉంటూ తమ వాటాను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. యాదవుల ఐక్యత, అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ విస్తృతంగా నిర్వహించాలని కోరారు. శ్రీకృష్ణ ఉత్సవ కమిటీ నిర్వహించిన కార్యక్రమాలను పలువురు యాదవ పెద్దలు అభినందించారు. ఉత్సవాల్లో భాగంగా సుమారు 3 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ తిమ్మయ్య, యాదవ సంఘం సీనియర్ నాయకుడు రాం పుల్లయ్య యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, నరసింహులు యాదవ్, భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నాయకులు శ్రీరాములు యాదవ్, నారాయణ యాదవ్, శేషు ఫణి యాదవ్ తదితర యాదవ పెద్దలు పాల్గొన్నారు. శ్రీకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులు నాగేశ్వరావు యాదవ్, దేగ శ్రీనివాస్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, తిక్కన్న యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.



# మెగా డీఎస్సీ అక్రమాలపై.. సీబీఐ విచారణ జరిపించాలి

**: కర్నూలు జిల్లాలో అర్హత లేని అభ్యర్థికి ఎస్‌జీటీ పోస్టు ఎలా ఇచ్చారంటూ ప్రశ్న**
**: జీవో నంబర్-4 ఆధారంగా జరిగిన నియామకాలన్నింటినీ సీబీఐకి అప్పగించాలని డిమాండ్**
**: డీఎస్సీ నుంచి ఏపీపీఎస్సీ వరకు అక్రమాల విధానం పాకిందని ఆరోపన : వైఎస్ జగన్**

**కర్నూలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మెగా డీఎస్సీ నియామకాల్లో అర్హత లేని అభ్యర్థులకు ఉద్యోగాలు కట్టబెట్టారంటూ సాక్ష్యాలు బయటకు వస్తున్నప్పటికీ.. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర దర్యాప్తు జరిపించి నిజాయితీపరులైన ఉద్యోగార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి సుదీర్ఘంగా స్పందించారు. కర్నూలు అభ్యర్థి వ్యవహారంపై ప్రశ్నలు కర్నూలు జిల్లాలో ఒక అభ్యర్థికి అతని కేటగిరీ ప్రకారం టెట్‌లో 75 మార్కులు రావాల్సి ఉండగా.. 65 మార్కులు మాత్రమే వచ్చినప్పటికీ స్పోర్ట్స్ కోటాలో ఎస్‌జీటీ పోస్టు ఎలా ఇచ్చారని జగన్ ప్రశ్నించారు. సదరు అభ్యర్థికి ఒన్-టు-ఒన్



సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించిన తర్వాత కూడా అర్హత లేదని తెలిసి ఉద్యోగం ఎలా కల్పించారని నిలదీశారు. దరఖాస్తు దశలోనే తిరస్కరణకు గురికావాల్సిన అభ్యర్థి.. ఆ తర్వాతి దశలను దాటి ఉద్యోగం పొందడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. అధికారులతో ఈ వ్యవహారం చేయించిన అదృశ్య శక్తి ఎవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో డీఎస్సీ-2025 నియామకాల్లో ఇలాంటి అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయని జగన్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేసే అధికారులతో నిర్వహించే విచారణలు నిజాయితీగా, స్వతంత్రంగా ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఉన్నప్పుడు ఆయన కింద పనిచేసే అధికారులు స్వతంత్రంగా విచారణ చేయగలరా అని నిలదీశారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ డీఎస్సీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయించాలని జగన్ డిమాండ్ చేశారు. అధికార బలంతో, అబద్ధాలు చెబుతూ, ప్రచార కార్యక్రమాలతో కుమారుడిని కాపాడే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ జరిపించాలని..

• వివరాలు 2లో

# యాగంటిలో నూతన అన్నదాన సత్రం నిర్మాణానికి శ్రీకారం

**: రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మాణం..**
**: భూమిపూజలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**బనగానపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ఎర్రమల కొండల్లో కొలువైన ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో నూతన అన్నదాన సత్రం నిర్మాణానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. సుమారు రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అన్నదాన సత్రం నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. యాగంటికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఆలయ కార్యనిర్వహణ అధికారి పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, పాలక మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. మంత్రి ఆలయానికి చేరుకోగానే ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతన అన్నదాన సత్రం నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి, బండి కుమార్ స్వామిరెడ్డి, పాతపాడు మాజీ సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, సంగు శంకేశ్వరరెడ్డి, కృష్ణ నాయక్, శ్రీరాములు, భరతుడు, జక్కల సురేష్, రామశేఖర్ ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, కిశోరయ్య, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, లోకనాథ్ శర్మతో పాటు ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**గడివేముల, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బిలకలగూడూరు, గ్రంధివేముల, బూజనూరు గ్రామాల్లో రూ.35 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రంధివేముల, బూజనూరు గ్రామాల్లో డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలకు సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, వాటి



పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, గ్రంధివేముల టీడీపీ సీనియర్ నాయకులు ఎస్వీ రామమోహన్‌రెడ్డి, డబ్ల్యూ 13 చైర్మన్ పంట రామచంద్రారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల అక్రమ రిజిష్ట్రేషన్‌కు.. చెక్

**నంద్యాల, సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి** ప్రభుత్వభూములే గ్రామకంఠం పోరంబోకు భూమల విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జేసి సూరజ్ ధనుంజయ్ హెచ్చరించారు.ప్యాపిలి మండలంల మాదవరం గ్రామంలో గతంలో విఆర్ఓగా పని చేసిన మల్లారెడ్డి సర్వే నెంబరు 507 లోరని గ్రమకంఠం (ప్రభుత్వ పోరంబోకు) భూమిని సరైన అదారాలు సహాయక పత్రాలు లేకుండా ఇతరులకు పేర్లపై రిజిష్ట్రేషన్ చేసినట్లు అందిన పిర్యాదుపై జాయింట్ కలెక్టరు విచారణ చేపట్టారు. విచారణలో నిబందనల ఉల్లఎంఘన జరిగినట్లు నిర్ధరణ కావడముతో ప్రస్తుతం డోన్ 1 క్లష్టర్ విఆర్ఓగా పనిచేస్తున్న మల్లారెడ్డిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వమిచిన



అక్రమాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని బాద్యులపై నిబందనల ప్రకారము కఠినచర్యలు తీసుకుంటామని అయన స్పష్టం చేశారు.

## వేదావతి ప్రాజెక్టు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి

**- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య**

**ఆలూరు, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతప్రపజలకు ప్రధాన నీటి వనరుగా ప్రభుత్వం గుర్తించిన వేదావతి ప్రాజెక్టు నిర్మాణపు పనులను తక్షణమే ప్రారంభించాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య కోరారు.



శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసి వేదావతి ప్రాజెక్టును నిర్మించి, ఆలూరు, ఆదోని, పత్తికొండ నియోజకవర్గాల ప్రజలను ఆదుకోవాలని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వేదావతి ప్రాజెక్టు నిర్మాణ పనులకు పాలన అనుమతులు ఇస్తూ జీవో 497 విడుదల చేయడం హర్షనీయమన్నారు. వేదావతి పూర్తి అయితే 80 వేల ఎకరాలకు సాగునీరు, 196 గ్రామాలకు తాగునీరు అందుతుదన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**డోన్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** డోన్ పట్టణంలో ఘనంగా శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు పాత బస్టాండ్ లో కృష్ణుని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేశారు అదేవిధంగా ప్రభుత్వ ఐటి కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కృష్ణ కమిటీ ద్వారా దేవాలయం దగ్గర కమిటీ సభ్యులు పూజ చేశారు అదేవిధంగా చిన్నారితో కుటుంబ సభ్యులు కృష్ణ నిర్దేశాధారణతో అలంకరించి సంబరాలు జరుపుకున్నారు



02 page 6_02 page 6.qxd 05-09-2026 AM 12:06 Page 1



# కృష్ణం వందే జగద్గురుమ్..

**– వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు..**

**కోసిగి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**
"వసుదేవసుతం దేవం కంసచాణుర మర్ధనం.. దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్" అంటూ శ్రీకృష్ణుడి జన్మదినమైన కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం కోసిగిలో వైభవంగా నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహకులు విద్యార్థుల మధ్య కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. .పాఠశాల ఎండి డీసీనారాయణ, హెడ్మాస్టర్ కృష్ణమూర్తిల నేతృత్వంలో కృష్టాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు..

ముందుగా ఊయలలు కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు చిన్న పిల్లలచే పాడించారు. అంతేకాక చిన్ని కృష్ణుడి వేషంను పిల్లలచే వేయించి ఎత్తుగా ఉండే ఉట్టిని కొట్టేందుకు పిల్లలచే వేడుకను చేపట్టారు.. భగవానుడు సామాన్య జనుల మధ్య సామాన్య మానవుడిగా రూపంలో జన్మించి నివురు గప్పిన నిప్పులా దినదినాభివృద్ధి చెందుతూ ధర్మానికి ఆటంకం కలిగించే శక్తులను తనలో ఉన్న మధ్యాహ్న సూర్యకాంతితో మండించే శక్తిలా, ఆ



దుష్ట శక్తులను నశింపచేస్తూ సామాన్య జనులకు ఊరట కలిగిస్తూ మానవులందరు తిరిగి ఎలా కలసి మెలసి జీవించాలోనని ఈ కృష్ణాష్టమి తెలియజేస్తుందని పూజరులు తెలియ జేసారు. అంతేకాక శ్రీకృష్ణున్ని జన్మవృత్తాంత విశేషాలను, పరమ భాగవతోత్తములు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

**గోపాలకృష్ణ ఆలయంలో:** కోసిగిలోని సిద్దప్ప పాలెంలో వెలసిన శ్రీ గోపాలకృష్ణ స్వామి ఆలయంలో కృష్ణష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు..సాంప్రదాయ బద్దంగా యశోదకృష్ణ వేషంలో ఆలరించారు.. సాయంత్రం పురవీధుల గుండా గోపాలకృష్ణస్వామి విగ్రహాన్ని ఊరేగించారు.. ఈ సందర్భంగా చేసి మురళీ వాయిద్య నాట్యం, అలనాటి జ్ఞాపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి..

## మెగా డీఎస్సీ అక్రమాలపై.. సీబీఐ విచారణ జరిపించాలి

**(మొదటి పేజీ తరువాయి ) :**
వైఎస్సార్‌సీపీ మొదటి నుంచీ డిమాండ్ చేస్తోందని, నిజాయితీపరులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా కోర్టులోనూ పోరాడుతున్నామని తెలిపారు. ఏపీపీఎస్సీ నియామకాలపైనా ఆరోపణలు డీఎస్సీ నియామకాల్లోనే కాకుండా.. అక్రమాల విధానాన్ని డీఎస్సీ నుంచి ఏపీపీఎస్సీకి కూడా ప్రభుత్వం పాకించిందని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఫైనాన్స్ క్లియరెన్స్ పొందిన అటవీశాఖలోని 814 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి, మెయిన్స్ పరీక్షలు పూర్తయిన తర్వాత.. అందులో 40 స్పోర్ట్స్ కోటా పోస్టులను పరీక్ష లేకుండా కేవలం సర్టిఫికెట్ల ఆధారంగా భర్తీ చేసేందుకు డీఎస్సీలో ఉపయోగించిన జీవో నంబర్-4నే ఉపయోగించారని పేర్కొన్నారు. డీఎస్సీ అక్రమాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో అటవీశాఖ నియామకాల వ్యవహారం కూడా బయటపడుతుందనే భయంతో రిక్రూట్‌మెంట్‌ను మధ్యలో నిలిపివేశారని జగన్ ఆరోపించారు. 40 స్పోర్ట్స్ కోటా పోస్టుల జాబితా బయటకు వస్తే అసలు వ్యవహారం వెలుగులోకి వస్తుందనే ఉద్దేశంతో మిగిలిన 774 పోస్టుల భర్తీని కూడా నిలిపివేశారని విమర్శించారు. సీబీఐకి అప్పగించాలంటూ పునరుద్ఘాట నడీఎస్సీ నియామకాల్లో ఇన్ని అక్రమాలు చోటుచేసుకున్నందునే ప్రభుత్వం సీబీఐ విచారణకు అంగీకరించడం లేదని జగన్ ఆరోపించారు. ఈ వ్యవహారాల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్ ఉన్నారని తాను ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన వారితో ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వానికి ప్రచారం కల్పించినంత మాత్రాన నిజాయితీపరులైన ఉద్యోగార్థులకు నష్టం కలిగించే ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చలేరని విమర్శించారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, నిష్పక్షపాతంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతున్న ఉద్యోగార్థులు, యువతకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. డీఎస్సీ లీకేజీ వ్యవహారం నుంచి స్పోర్ట్స్ కోటా వరకు, టెట్ అర్హతల నుంచి పోస్టింగ్ ఆర్డర్ల వరకు మొత్తం మెగా డీఎస్సీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నంబర్-4 ఆధారంగా జరిగిన నియామకాలన్నింటినీ కూడా సీబీఐ పరిధిలోకి తీసుకువచ్చి దర్యాప్తు చేయించాలని జగన్ మరోసారి డిమాండ్ చేశారు. నిజాయితీపరులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పగిడ్యాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పగిడ్యాల, సెప్టంబరు 4,ప్రభాతవార్త :
మండల కేంద్రమైన పగిడ్యాలలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుష్టలను శిక్షించడం కోసం,శిక్షరక్షణ కోసం గోపాలుడుఅవతరించిన పర్వదినాన పూజలు చేస్తే జీవితాల్లో కష్టాలు తొలగిపోతాయనీ ప్రజలు భావిస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా బుడిబుడి నడకలు వేస్తున్న చిన్నారులకు వారి తల్లిదండ్రులు కష్ణుడివేషం,రాధా వేషం వేయించిన దృశ్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించి నవ్యవసాయ కూలి బిడ్డ

**ప్యాపిలి సెప్టెంబర్ 3ప్రభాత వార్త:**
వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన గుండాల భరత్ కుమార్ కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి సత్తా చాటారు. మండలంలోని హుసేనాపురం గ్రామానికి చెందిన గుండాల నాగరాజు, లీలావతి కుమారుడైన గుండాల భరత్ కుమార్ కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీటును సాధించి ప్రతిభను చాటుకున్నారు. వైద్య విద్యకు ఎంపికై ప్రతిభ చాటిన విద్యార్థి గుండాల భరత్ కుమార్ ను ఉపాధ్యాయులు అభినందించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహంతో గుండాల భరత్ కుమార్ పట్టుదలతో చదివి విజయాన్ని సాధించారు. వ్యవసాయ కూలి కుటుంబం నుంచి వైద్యవిద్యకు గుండాల భరత్ కుమార్ ఎంపిక కావడం గ్రామస్తులు గుండాల జయపాల్, గుండాల లోకేష్, ఏ.శివ నారాయణ, రాసి పోగుల బాలరాజు, అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని అభినందించారు. కష్టపడి చదివితే విద్యకు పేదరికం అడ్డంకి కాదని ఎంబిబిఎస్ సీటును గుండాల భరత్ కుమార్ సాధించి నిరూపించారు. కర్నూల్ మెడికల్ కాలేజీలో తమ కుమారునికి ఎంబిబిఎస్ సీటు రావడం పట్ల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు..



## 101 బిందెలతో బసవేశ్వరుడికి అభిషేకం



**హొళగుంద, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హొళగుందలోని శ్రీ పేట బసవేశ్వరస్వామి ఆలయంలో వరుణ దేవుని కటాక్షం కోసం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి 101 బిందెల నీటితో స్వామివారికి జలాభిషేకం చేపట్టారు. కార్యక్రమానికి ముందు పెద్ద బావి వద్ద గంగామాతకు భజనల మధ్య విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రంతా భజనలు చేస్తూ భక్తులు తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. శుక్రవారం వేకువజామున శ్రీ పేట బసవేశ్వరస్వామికి జలాభిషేకం, గంధాభిషేకం, రుద్రాభిషేకం, ఆకుపూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. స్వామివారిని పెద్ద ఎత్తున పూలమాలలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో సమస్త వీరశైవ బంధు బాంధవులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి దేవస్థానం లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**వెల్దుర్తి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం పెద్దటేకూరు నందు శివజీవైక్య మఠాధిపతి, పూజ్య గురుదేవులు శ్రీ ఎల్లప్ప స్వామి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా శ్రీ రుక్మిణి పాండురంగ స్వామివారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత శ్రీకృష్ణ స్వామిని ఉయ్యాల సేవలు చేసి భక్తి గీతాలు ఆలపించారు. శ్రీ ఎల్లప్ప స్వామి హరే రామ హరే కృష్ణ మంత్ర జపం వచ్చిన భక్తులచే జపింపజేశారు. భాగవత దశమ స్కంధం వైద్యం రామనాయుడు వెంగల్రెడ్డి నిర్వహించారు. పాండురంగ స్వామి గోశాల లో గోవులను పూజించి భక్తి తో గోవులకు ఇష్టమైన ఆహార పదార్థాలు భక్తులు గోవులకు తినిపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం శివజీవాక్య మఠం తరపున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ జీవైక్య మఠాధిపతి శ్రీ ఎల్లప్ప స్వామి, డోన్ రామకృష్ణ,హరిసింహనాయుడు,వైద్యం రామనాయుడు, హరి సింహ నాయుడు, నాగేశ్వరరావు, వెంగ రెడ్డి, ఆచారి, మధుఆచారి, రాజశేఖర్, వీరన్న, విశ్వహిందూ పరిషత్ సిద్దయ్య, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా.. మనిషి జీవితానికి ఒక భరోసా..

**– బీమా చేయండి.. ధీమాగా బతకండి**
**– ఆదోని ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ గోవిందు**




**ఆదోనిలీగల్, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;** జీవిత బీమా మనిషి జీవితానికి ఒక భరోసా అని, ప్రతిఒక్కరూ బీమా చేసి ధీమాగా బతకాలని ఆదోని ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ గోవిందు, అసిస్టెంట్ మేనేజర్ గజేంద్రలు పిలుపునిచ్చారు. గురువారం ఎల్ఐసీ 70 సంవత్సరాల వార్షికోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం నుంచి డీవోలు, ఏజెంట్లు, సిబ్బందితో పాటు ర్యాలీగా ప్రధాన రోడ్లగుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం నుంచి భీమాస్ సర్కిల్ చేరుకుని అక్కడి నుంచి యదావిధిగా ఎల్ఐసీ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రధాన రోడ్ల కూడలిలో బ్రాంచ్ మేనేజర్ గోవిందు మాట్లాడుతూ నేటి రోజుల్లో మానవ మనుగడ సాగించాలంటే అతి కష్టంగా ఉందన్నారు. కుటుంబంలో ఎల్ఐసీ బీమా చేసుకున్నట్లయితే ఆ ఇంటికి ఒక భరోసా, ధీమా లాంటిందన్నారు. గ్యారెంటీ లేని ఈ మానవ జీవితానికి ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎల్ఐసీ పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. 1956 సంవత్సరం సెప్టెంబరులో అప్పటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ ఈ జీవిత బీమా (ఎల్ఐసీ) నీ ప్రజా సంక్షేమం కోసం ప్రారంభించడం జరిగిందన్నారు. మనిషి ఎప్పుడూ ఏమి జరుగుతుందో కూడా తెలియని ఈ కాలంలో కనీసం జాగ్రత్త వహించి ప్రతి మనిషి జీవిత బీమాను చేయడం సురక్షితమన్నారు. ప్రమాదవశాత్తు గానీ, సహజ మరణం కానీ సంభవించినట్లయితే ఆ సమయంలో ఎల్ఐసీ బంగారంలా ఆదుకుంటుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎల్ఐసీ పట్ల శ్రద్ధ వహించాలని బ్రాంచ్ మేనేజర్ కోరారు.

## కడిమెట్లలో శ్రీ కృష్ణ దేవాలయం నిర్మాణం.

**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**
ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో నూతన శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి వైస్సార్సీపీ ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. శుక్రవారం ఈ సందర్బంగా వైస్సార్సీపీ ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ నూతన శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణ పనులకు భూమిపూజ నా చేతులు మీద జరగడం చాలా అనందంగా ఉన్నదని ఆయన అన్నారు.కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో గ్రామంలో పెద్దలు, పిల్లలు, స్రీలు పాల్గొని ఈ నూతన శ్రీ కృష్ణ దేవాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు కడిమెట్ల గ్రామ ప్రజలందరిపై, నియోజకవర్గం ప్రజలు పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గొల్ల కేసన్న,కడిమెట్ల గ్రామ గొల్ల సంఘం పెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు, పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరు ఎంపిక

**– బిఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ**
**– ఏపిఎంఎస్ జువాలజి పిజిటి డాక్టర్ వెంకటరమణయ్య**





**పగిడ్యాల, సెప్టంబరు 4,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పగిడ్యాల మండలం నుండి ఇద్దరు ఎంపికైనట్లు మండల విదా ్యశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు సెప్టంబరు 5నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లాలో విద్యారంగంలో విశిష ్టసేలు అందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా స్థాయి పురస్కారాలకు పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్దఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వి.వెంకటరమణమ్మ, ఏపి పగిడ్యాల మోడల్ స్కూల్‌లో జువాలజీ పిజిటిగా పనిచేస్తున ్న డాక్టర్ వెంకటరమణయ్య ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్ధనరెడ్డి తెలిపారన్నారు. గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటమణమ్మ విద్యార్థినీలపట్ల ఎంతో ప్రేమతో నియమ నిబద్ధత అంకితభావంతో ఎంతో మంది విద్యార్థినీలను తీర్చిదిద్దడంతో విశేషకృషిచేసినందున జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ప్రిన్సిపాల్ శ్రీమతి వెంకటరమణమ్మ ఎంపికకావడం అభినదనీయమన్నారు. అదేవిధంగా విద్యార్థులకు తనదైన శైలిలో విద్యాబోధన అర్థమయ్యేరీతిలోబోధించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నారు. పేదవిద్యార్థులకు ప్రత్యేకశ్రద్ద తీసుకుని వారి విద్యాపరంగా విద్యార్థులనుప్రోత్సహించడం వల్ల ఏపి పగిడ్యాల మోడల్‌స్కూల్ జువాలజీ పిజిటి డాక్టర్ వెంకటరమణయ్య ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకావడం చాల సంతోషమన్నారు. పగిడ్యాల మండలం నుండి ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై ఉపాధ్యాయదినోత్సవం రోజు అవార్డు ప్రశంసాపత్రాలు అందుకోవడం మండలానికి గర్వకారణమనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల అధ్యాపకబృందం ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మకు ఉత్తమ ఉపాధ్యాయినీగా ఎంపికకావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏపి పగిడ్యాల మోడల్ స్కూల్ అధ్యాయపబృందం జువాలజీ పిజిటి డాక్టర్ వెంకటరమణయ్య, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకావడంపట్ల అధ్యాపకబృందం సంతోషం వ్యక్తం చేశారు.

## కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో ఆశలు నింపిన డిప్యూటీ సీఎం


**– రూ.49.94 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు పూర్తి – జనసేన పార్టీ నాయకులు యం.పులిరాజు**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;**
కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో ఆశలు నింపిన గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అని, రూ.49.94 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు పూర్తి చేశాడని జనసేన పార్టీ నాయకులు ఎం.పులిరాజు పేర్కొన్నారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు ఎం.పులిరాజు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎ.కొండూరు మండల ప్రజలు ఎనోన సంవత్సరాలుగా కలుషత తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య కారణంగా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్న ప్రజలకు రక్షిత తాగునీరు అందించడం అత్యంత కీలకమన్నారు. రూ.49.94 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టు వంద శాతం పూర్తి కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం డిప్యూటీ సీఎం కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.రాము, ఎ.వి.వెంకటేష్, మంచాలే రాజు, ఈరన్న, గౌస్, కళ్యాణ్, నాగరాజు, హుసేని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..

**చాగలమర్రి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
స్థానిక శివరామందాశ్రమంలో కృష్ణాష్టమి వేడుకలను హిందూ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం పండితులు అక్కడ భక్తులకు కృష్ణుని ప్రవచనాలు చదివి వినిపించారు అలాగే భారతి విద్యా మందిరం స్కూలు విద్యార్థినిలతో కృష్ణునితో సహా పలు వేషాలతో నృత్యాలు నిర్వహించారు. ఈ కృష్టాష్టమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం అక్కడికి వచ్చిన భక్తులు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామానికి చెందిన కోలాట భజనతో శ్రీకృష్ణ పల్లకిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో అత్యధికంగా ప్రజలు పాల్గొని కోలాటాన్ని తిలకించారు ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సంఘం పెద్దలు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై అక్రమంగా గోడ నిర్మాణం.. రాకపోకలకు ఇబ్బందులు



**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః**
డ్రైనేజిల వల్ల వచ్చిన సమస్య రెండు కాలనీల మధ్యల ఉన్న రహదారిపై అడ్డంగా గోడ నిర్మించి రాకపోకలకు తీవ్ర అంతరాయం తెచ్చింది. వివరాల్లోకి వెళ్లితే కర్నూలు నగర శివారు ప్రాంతంలోని జాతీయ రహదారి 44కు అతి సమీపంలో లక్ష్మీనివాస్, కల్పవృక్షం కాలనీ వాసుల మధ్య ఉన్న రహదారిపై అక్రమంగా గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ ్బందులు ఏర్పడుతున్నాయని లక్ష్మీనివాస్ కాలనీ వాసులు అవేదన వ ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా లక్ష్మీనివాస్ కాలనీ వాసులు ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. అయితే కల్పవృక్షం కాలనీ డ్రైనేజీని లక్ష్మీనివాస్ కాలనీలోకి అనుమతించలేదనే కారణంతో రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించారని ఆరోపించారు. డ్రైనేజి సమస్యను సాకుగా చూపుతూ రహదారిని మూసివేయడం వల్ల తమ కాలనీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోయారు. కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ వారు తమ సమస్యను పరిశీలించి రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడను తీయించి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా న్యాయం చేయాలని లక్ష్మీనివాస్ కాలనీవాసులు కోరుతున్నారు.

## నంద్యాల, ఆదోనిలో బ్రహ్మణ క్రెడిట్ సొసైటి బ్రాంచిలు ఏర్పాటు చేయాలి

**– యన్ వెంకటరామరాజు**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః**
ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కర్నూలు నగరంలో మాత్రమే బ్రహ్మణ క్రెడిట్ సొసైటి బ్రాంచి మాత్రమే ఉందని కానీ ఇటు ఆదోని కరూ ్నలుకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉందని అలాగే నంద్యాల జిల్లా హెడ్‌క్వార్టర్‌గా ఉన్నందున నంద్యాలలో కూడ బ్రహ్మణ క్రెడిట్ సొసైటి బ్రాంచిని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు యన్ వెంకటరామరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల విజయవాడలో బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె రామప్రసాద్‌ను కలిసి ఈ ఆర్థిక సంవత ్సరంలోనే నంద్యాల, ఆదోనిలలో బ్రహ్మణ క్రెడిట్ సొసైటి బ్రాంచిలను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన చైర్మన్ సానుకూలత వ్యక్తపరిచినట్లు వెంకటరామరాజు తెలిపారు.



## రామళ్లకోటలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**వెల్దుర్తి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
మండలంలోని రామళ్లకోట గ్రామంలో గ్రామ పెద్దలు, యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు ప్రసాదంతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

## నెట్టేకల్ గ్రామం లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఆదోని రూరల్,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి యాదవ సోదరులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడిని వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ కుమారుడు గోవర్ధన్ యాదవ్ శ్రీకృష్ణ వేషాధరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కృష్ణాష్టమి సందర్భంగా 12వ యూనిట్ కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ మహేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఎనిమిదవ అవతారంగా పిలవబడే శ్రీకృష్ణుడు ఇదే దినమున జన్మించడంతో విశ్వంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే తరుణంలో తమ గ్రామంలో కూడా ప్రతి ఏడాది మాదిరే ఈ ఏడాది కూడా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నట్లు ఆయన తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీత ద్వారా బోధించిన ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.



## ఓటర్లకు అలర్ట్.. స్పెషల్ క్యాంప్2026 ప్రత్యేక శిబిరాలు...

**: సెప్టెంబర్ 10 వరకు పోలింగ్ కేంద్రాల్లో లు అందుబాటులో తహసీల్దార్ హుస్సేన్ బాషా...**

**పత్తికొండ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2026లో భాగంగా జూలై 31 నుంచి సెప్టెంబర్ 10, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పత్తికొండ తహసీల్దార్ హుస్సేన్ బాషా తెలిపారు. ప్రత్యేక శిబిరాల్లో భాగంగా సెప్టెంబర్ 5, 6, 7 తేదీల్లో లు ఆయా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చని, ఫారం-7 ద్వారా ఓటు తొలగింపునకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫారం-8 ద్వారా ఓటరు వివరాల్లో సవరణ, బదిలీ, మార్పులు చేసుకోవచ్చని వివరించారు. అలాగే ఫారం-8ఎ ద్వారా జాబితాను పరిశీలించుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్లందరూ తమ పేర్లు, చిరునామా, ఇతర వివరాలు ఓటర్ల జాబితాలో సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని తహసీల్దార్ హుస్సేన్ బాషా సూచించారు. వివరాల్లో తప్పులు ఉన్నా, కొత్తగా ఓటు నమోదు చేసుకోవాల్సి ఉన్నా ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ పరిధిలోని లను సంప్రదించి ఓటరు వివరాలను సరిచేసుకోవాలని తహసీల్దార్ హుస్సేన్ బాషా విజ్ఞప్తి చేశారు.

## గోమాత పూజకు తరలి వెళ్లిన యాదవులు



**ప్యాపిలి సెప్టెంబర్ 3ప్రభాతవార్త:**
కృష్ణాష్టమి సందర్భంగా కర్నూలు నగరంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వై.నాగేశ్వర యాదవ్ శుక్రవారం నిర్వహిస్తున్న గోమాత పూజకు మండలం నుండి యాదవులు తరలి వెళ్లారు.ప్యాపిలి గొల్ల రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్యాపిలి నుంచి ఆరు వాహనాలలో కర్నూలుకు వెళ్లినట్లు మండల యాదవ నాయకులు తెలిపారు..

## కొలిమిగుండ్లలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః**
మండల కేంద్రంలో శుక్రవారం రోజు కొలిమిగుండ్ల యాదవ సంఘం సభ్యుల ఆద్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పాల్గొన్నారు. ఈసందర్బంగా బీసీ ఇందిరమ్మకు టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి పాల్గొని ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీకృష్ణుని గ్రామోత్సవం డప్పువాయిద్యాల మధ్య నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా అన్ని గ్రామాల్లో యాదవులు వేడుకలు జరుపుకున్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం.. అభివృద్ధికి ముందడుగు

**: టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్**

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు పట్టణం మరియు మండల పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కలిసికట్టుగా అడుగులు వేస్తామని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ పునరుద్ఘాటించారు. స్థానిక ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర రెడ్డి నాయకత్వంలో ఎమ్మిగనూరును అభివృద్ధి పథంలో నడిపించేందుకు మరింత దూకుడుగా పని చేస్తామని ప్రకటించారు. కార్యకర్తల బలమే పార్టీకి అసలైన శక్తి అని, రాబోయే రోజుల్లో ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొంటామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. చంద్రశేఖర్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆశీస్సులతో మరింత ముందుకు..! ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆశీస్సులతో పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ తెలిపారు. పార్టీ అధిష్ఠానం, ఎమ్మెల్యే నాయకత్వంలో కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతామని అన్నారు. ప్రతి కార్యకర్తకు మేము అండగా ఉంటాం..! టీడీపీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ కుటుంబ సభ్యుడిగా భావిస్తామని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా వారి వెంట నిలబడేందుకు తాము సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. అభివృద్ధి బాటలో ఎమ్మిగనూరు నియోజకవర్గం..! ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తూ ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చంద్రశేఖర్ తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున



పాల్గొని చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు కె.ఎం.డి ఫారుక్, రిపోర్టర్లు వెంకటాపురం నాగరాజు, ముగతి లక్ష్మన్న, ప్రజావెలుగు రిపోర్టర్ ఈరన్న, కె.ఎం.డి నూర్, దైవందిన్నె వెంకటేష్ లు ఆయనను సత్కరించి, కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం




**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో సన్నద్ధం అవుతుందని డీసీసీ అధ్యక్షులు క్రాంతి నాయుడు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్నికల పోస్టర్‌ను ఆయన విడుదల చేస్తు సర్పంచ్, ఎంపీటిసి, జడ్పీటిసి, కౌన్సిలర్, కార్పొరేటర్ తదితర స్థానాల్లో పోటీచేయాలనుకునే యువత జెన్-జెడ్‌తో పాటు అనుభవజ్ఞులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అసక్తి అర్హత వున్న అభ్యర్థులు తమ వివరాలను సెప్టెంబర్ 15 లోపు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ప్రజాసేవే లక్ష్యంగా స్థానికస్థాయిలో బలమైన నాయకత్వాన్ని నిర్మిస్తామని క్రాంతి నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో బతుకన్న, ఎన్‌సి బజారన్న, మీసాల సుమలత, షేక్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన చంద్రశేఖర్



**రుద్రవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని యల్లావత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఈయనకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారులు పురస్కారం అందజేయనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైనందుకు పలువురు తోటి ఉపాధ్యాయులు ఎస్టీయు, ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం, గ్రామపెద్దలు, స్నేహితులు ఉత్తమ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు.

## బోయల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం

**– ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెల రంగడు**



**దేవనకొండ, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;** బోయ కులస్థులను ఉద్దేశించి వైసీపీ నాయకుడు వైకుంఠం మల్లికార్జున్ చేసిన వ్యాఖ్యలపై ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెల రంగడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవనకొండలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోయ కులస్తులు అన్నం పెడితే హత్యలు చేస్తారని అనడం ఏమిటని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు బోయల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. తమ గ్రామం మీదుగా వస్తే ముట్టడిస్తామని హెచ్చరించారు.

## అంబరాన్నంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**– అహోబిలం ఇస్కాన్ టెంపుల్ ఇంచార్జీ చంద్రకేశవదాస్**

**రుద్రవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో వెలసిన అహోబిలం ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంబరాన్నంటాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేడుకలు ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్టు ఇంచార్జీ చంద్రకేశవ దాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం మంగళహారతి, తొలి దర్శనం, ప్రత్యేక భజనలు, ఉట్ల ఉత్సవం, అన్నప్రసాద వితరణ, డప్పుల భజన శ్రీరాధ గోవిందులకు మహా శంఖాభిషేకం, మహా హారతి 108 రకాల మహా నివేదన జన్మాష్టమి మహాప్రసాద వితరణ అనేక భక్తి సంకీర్తనలు, వైష్ణవ భజన కీర్తనలు శ్రీప్రభుపాద అభిషేకం, వ్యాసపూజ, ప్రవచనాలు, మధ్యాహ్నహారతి రక రకాల వంటకాల నివేదన నందనోత్సవ విందు భోజన వసతులు కల్పించారు. సాయంత్రం అనేక గ్రామాల నుంచి వచ్చిన యువకులకు ఉట్టి కొట్టె పోటీ నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన యువకులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అకర్శించాయి. ఈ ఉత్సవాలకు అనేక గ్రామాల నుండి వేల భక్తులు తరలివచ్చారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు భోజనవసతి ఏర్పాటుచేశారు. ఈకృష్ణాష్టమి వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ జయప్ప పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**గోనెగండ్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞాన భాండాగారాలు అని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో గ్రంథాలయంను రామకృష్ణ, మాజీ ఎంపీపీ హనుమంతు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలు లేని ఇల్లు దీపం లేని గూడు లాంటిదని అన్నారు. విద్యార్థుల కోసం గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకోసం పుస్తకాలు, నవలలు, దినపత్రికలు, మ్యాగజైన్లను అందుబాటులో ఉంచామన్నారు. టీడీపీ విద్యార్థులు నిరుద్యోగుల కోసం ఎన్నో పథకాలను ప్రకటించిందన్నారు. యువగళం స్కిల్ డెవలప్మెంట్ పథకం, విద్యావంతులైన యువత కోసం ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి రుణాలు, కురువ కార్పోరేషన్ ద్వార యువతకు 35 శాతం సబ్సీడీ రుణాలు, ప్రతి గ్రామంలో డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరగిందన్నారు నిరుద్యోగులు, యువత సమయం వృధా కాకుండా గ్రంథాలయాలో గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజన్న, టీడీపీ గ్రామ అధ్యక్షుడు చంద్ర, బజారి, నాగేష్టోచారి, సిమోన్, చందు, టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**గోనెగండ్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గోనెగండ్ల తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా గోనెగండ్లలో ఉదయం స్వామివారికి తుంగభద్ర జలయంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం తులసీ అర్చన, నవగ్రహపూజ, క్షీరాభి షేకం, మహామంగళహారతి నిర్వహించారు. వేదపండితలు మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహంను పురవీదుల గుండా ఊరేగించారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో చిన్నారులు శ్రీకృష్ణవేశాధారణ ఎంతో ఆకట్టుకుంది. ఆ పూజా కార్యక్రమం ఆఖిలభారత యాదవ సంఘం మండల నాయకులు లక్ష్మీనారాయణయాదవ్, రంగస్వామియదవ్, బావిగడ్డపెద్దఈరన్నయాదవ్, నాగన్నయాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. పెద్దనేలటూరులోగోనెగండ్ల మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తుంగభద్రజలంతో అభిషేకం మహామంగళహారతి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉట్టికోట్టు కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీదుల్లో అంగరం గవైభవంగా ఊరేగించారు. చిన్నారు వేసిన కోలాటం ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు రాముడుయాదవ్, మాజీ ఎంపీటీసీ కృష్ణ ఎర్రన్న, లక్ష్మన్న. రంగన వీరకప శివ రామన్న లింగన్న, గ్రామ పెద్దలు, పెదసంఖ్యలో హాజరయ్యారు సాయంత్రం అన్నదాన కార్యకమం నిర్వహించారు.

## మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న గుమ్మనూరు నారాయణ..

**: సొంత ఖర్చులతో శ్రీ శ్రీ సుగాలి నాగమ్మ ఆలయానికి గ్రావెల్ రోడ్డు ఏర్పాటు..**

**: నారాయణను అభినందించిన గ్రామ పెద్దలు, ప్రజలు**

**చిప్పగిరి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తన స్వగ్రామమైన గుమ్మనూరులో ఈనెల 6,7 తేదీల్లో శ్రీశ్రీశ్రీ సుగాలి నాగమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమం జరుగునుంది. బసవేశ్వర ఆలయం నుండి సుగాలి నాగమ్మ దేవి ఆలయానికి వెళ్లే రహదారి అద్వానంగా, ఇబ్బందిగా ఉండడంతో గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు గుమ్మనూరు నారాయణ తన సొంత ఖర్చులతో టిప్పర్లతో గ్రావెల్ తోలించి జెసిబి ద్వారా చదును చేయించి దేవాలయం వరకు గ్రావెల్స్ రోడ్డును దగ్గరుండి చేపట్టారు. దీంతో సొంత ఖర్చులతో రహదారిని ఏర్పాటు చేయించిన గుమ్మనూరు నారాయణను గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు అభినందించారు. ఈయన వెంట గుమ్మనూరు నారి, గోవిందు, శ్రీధర్, సుధా, శంకర్, మనీ, చైతన్య, రమేష్, రంజిత్, బాలాజీ పాల్గొన్నారు.

## సత్యసాయి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కరస్పాండెంట్ రమణ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీకృష్ణుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులతో శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రమణ యాదవ్, హెచ్ఎం గఫూర్, మద్దిలేటి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీ రుక్మిణి శ్రీకృష్ణుని దేవాలయంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు.. పట్టణంలోని పసులోని దేవాలయంలో ఉన్న శ్రీ రుక్మిణి శ్రీకృష్ణుని దేవాలయంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు శ్రీ జయంతొత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపై కూర్చోబెట్టి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

## ఎల్‌ఐసీ సేవలు అభినందనీయం ..

**: ప్రజల ఆర్థిక భద్రతకు, పేదల సంక్షేమానికి భరోసా**



**చిప్పగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ప్రజల ఆర్థిక భద్రతకు, పేదలకు రక్షణ కల్పించడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధికి ఎల్‌ఐసీ విశేష కృషి చేస్తోందని లియాఫీ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ డెవలప్‌మెంట్ చైర్మన్ ఎం నారాయణారెడ్డి, జోనల్ ప్రెసిడెంట్ జె.కృష్ణారెడ్డి, డివిజనల్ ప్రెసిడెంట్ జీ.జయరామరెడ్డి అన్నారు. ఎల్‌ఐసీ సంస్థ 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఎల్‌ఐసీ పాలసీదారులతో సంస్థ అందిస్తున్న సేవలు, బీమా పాలసీల పునరుద్ధరణ తదితర అంశాలపై వారు అభిప్రాయాలను సేకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది కుటుంబాలకు జీవిత బీమా రక్షణ కల్పిస్తున్న ఏకైక సంస్థ ఎల్‌ఐసీ అని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి ఆర్‌సీ సుబ్రహ్మణ్యం, కోశాధికారి కృష్ణప్ప పాల్గొన్నారు.

## విశ్రాంత వీఆర్‌ఓ మృతికి ఎమ్మెల్యే సంతాపం

**చాగలమర్రి: సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



మండలం లోని చింతలచెరువు గ్రామంలోని విశ్రాంత గ్రామ రెవెన్యూ అధికారి, భూమా కుటుంబ శ్రేయోభిలాషి పసుపల బాలిరెడ్డి (86) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గ్రామానికి మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, హరిచంద్రారెడ్డి, కేశాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, గురుశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**గోనెగండ్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది. ఏపీటీఎఫ్ సంఘం అని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారిలక్ష్మయ్య అన్నారు. మండల ఏపీటీఎఫ్ సంఘం నాయకలు సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సంఘం ఎన్నిక ఎకగ్రీవంగా సాగింది. మండల అధ్యక్షుడిగా నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా మహబుబాబాషా, గౌరవ అధ్యక్షుడిగా మన్సూర్, యాగంటేశ్వరప్ప, గౌరవ సలహాదారుడిగా రమణ, కలాం, కార్యదర్శులు గా రాజేష్, రామాంజినేయులు, మండల కార్యవర్గ సభ్యులుగా కడియాల రవి, శ్రీరాములు, దిలీప్, యశోధరెడ్డి, రవికుమార్, రంగస్వామి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారిలక్ష్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయల సంక్షమే ద్యేయంగా పనిచేస్తామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమీషన్ను ఏర్పాటు చేయాలన్నారు. అంత లోపు ఐఆర్ ఇవ్వాలన్నారు. పెండింగ్ డీఏ లు ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాల ఉపాధ్యాయ సంఘం నాయకుల పాల్గొన్నారు.

## ప్రజలకు ఒక న్యాయం.. విద్యుత్ అధికారులకు మరో న్యాయమా?

**: సి. బెళగల్ మండలంలో పగలే వెలుగుతున్న వీధి దీపాలు..**

**విద్యుత్ వృథాపై ప్రజల ప్రశ్నలు**

**సి బెళగల్ సెప్టెంబర్ 4ప్రభాతవార్త :**



సి. బెళగల్ మండలంలోని పోలకల్, సి. బెళగల్, యనగండ్ల, మూడుమల బురాన్ దొడ్డి సంఘాల పలుకుదొడ్డి తో పాటు మరికొన్ని గ్రామాల్లో పగటిపూట కూడా వీధి దీపాలు వెలుగుతుండటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒకవైపు విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు ప్రజలకు సూచిస్తుండగా, మరోవైపు గంటల తరబడి పగలే వీధి లైట్లు వెలుగుతుండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఒక్క నెల కరెంట్ బిల్లు చెల్లించకపోతే వెంటనే ఫైన్ వేస్తారు.. ఆలస్య రుసుము వసూలు చేస్తారు. మరి ప్రజాధనం, విద్యుత్ వృథా అవుతున్నప్పుడు సంబంధిత అధికారులకు ప్రజలు ఎంత ఫైన్ వేయాలి? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీధి దీపాలకు సంబంధించిన టైమర్లు లేదా స్విచ్‌లలో లోపం ఉంటే వెంటనే సరిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు. పగటిపూట విద్యుత్ వృథా కాకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా ఉత్తమ ఐఈఆర్టీగా శంషుద్దీన్ ఎంపిక

**పాములపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**



జిల్లా ఉత్తమ ఐఈఆర్టీ (ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్)గా వెలుగోడు పట్టణానికి చెందిన శంషుద్దీన్ ఎంపికయ్యారు. షంషుద్దీన్ పాములపాడు మండలంలో ఐఈఆర్టీగా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి జిల్లా విద్యాధికారులు ఉత్తమ ఐఈఆర్టీగా ఎంపిక చేశారు. విద్యార్థుల పట్ల ఆయన చూపిస్తున్న చొరవ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అధికారులు కొనియాడారు. ఆయన ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కోసిగి నుండి ఇద్దరు టీచర్లు ఎంపిక..

**కోసిగి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**





రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో కోసిగి మండలం నుండి ఇద్దరు టీచర్లకుఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ఎంఈవో-1 బాలయ్య, ఎంఈవో-2 శ్రీనివాసులు తెలిపారు.. సెప్టెంబరు 5వ తేదినసరే ్వపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఆ దినంను ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది.. ఈనేపథ్యంలో విద్యాశాఖలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి, విద్యాబోధనలో ఎనలేని కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి వారికిఅవార్డులను, ప్రశాంస పత్రంలను అందించే దిశగా ఏర్పాట్లు చేసింది.. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన వారిలో కోసిగి మండలంలోని పల్లెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల బోధకుడుగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీధర్‌బాబును ఎంపిక చేయడం జరిగింది.. అలాగే మండలంలోని మారుమూల ప్రాంతమైన కడదొడ్డి ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయుడు హరికృష్ణప్రసాద్‌కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక చేసారు.. ఈ మేరకు కోసిగి మండలంలో ఇద్దరు టీచర్లకుఇలా ఉత్తమ ఉపాధ్యాయుడులుగా అవార్డు తీసుకుంటున్నందుకు మండల విద్యాశాఖ తరుపున విద్యాధికారులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు..వీరు శనివారం కర్నూలులో జరుగుతున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశాంస పత్రాలను అందుకోనున్నారు..

## ఆరేళ్లైనా.. ఆరని అభిమాన జ్వాల.!




**తుగ్గలి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన తుగ్గలి లో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ ప్రతాప్‌రెడ్డి, ప్రహల్లాదరెడ్డి 6వ వర్ధంతి కార్యక్రమం కుటుంబ సభ్యులు రమణారెడ్డి, వైయస్సార్సీపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, ఐటీ వింగ్ తాలూకా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తుగ్గలి రాజకీయాల్లో తమ్మారెడ్డి కుటుంబానికి ఉన్న అనుబంధం ఈ వర్ధంతి కార్యక్రమంతో మరోసారి తెరపైకి వచ్చింది. ప్రతాప్‌రెడ్డి, ప్రహల్లాదరెడ్డి ప్రజలతో మమేకమై సాగించిన రాజకీయ ప్రస్థానం, కార్యకర్తలతో కొనసాగించిన అనుబంధాన్ని నాయకులు గుర్తుచేసుకున్నారు. ఆరేళ్లు గడిచినా వారి జ్ఞాపకాలు, రాజకీయ అనుబంధం చెరిగిపోలేదని, కార్యక్రమానికి తరలివచ్చిన అభిమానుల హాజరే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాజకీయ సమీకరణాలు మారినా ప్రజలతో ఏర్పడిన అనుబంధం మాత్రం నిలిచే ఉంటుందనే విషయాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ పులికొండ నాయక్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్, మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, కారం భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్ర నాగప్ప, రామకొండ సుధాకర్‌రెడ్డి, శభాష్‌పురం హనుమంతు, కొట్టాల వెంకట్రాముడు, గుంత రఘు, తో పాటు మరింత మంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్లకుంటలో కృష్ణాష్టమి వేడుకలు



**తుగ్గలి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మామిళ్లకుంటలో కృష్ణాష్టమి వేడుకలు భక్తి, ఉత్సాహాల నడుమ వైభవంగా సాగాయి. వేడుకల్లో పాల్గొనే యాదవ యువతకు జొన్నగిరికి చెందిన మిద్దె రవికుమార్ యాదవ్, మిద్దె వెంకటేష్ యాదవ్‌లు 100కు పైగా టవ్వాళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. రథోత్సవం, శోభాయాత్రలో పాల్గొనే యువతకు అవసరాన్ని గుర్తించి ఇవ్వడం జరిగిందన్నారు. పండుగ అంటే సంబరమే కాదు.. తోటి వారికి చేతనైన సాయం చేయడమే నిజమైన పండుగ అన్న సందేశాన్ని ఈ కార్యక్రమం చాటించోపారు. యువత భక్తితో పాటు సేవాభావాన్ని అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడేలా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు యువతకు కొత్త దిశ

**ఆదోని 4 సెప్టెంబర్ ,ప్రభాతవార్త ప్రతినిధి :**



కర్నూలు జిల్లా కాపు జేఏసీ ప్రింట్ మీడియా కార్యదర్శిగా ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామానికి చెందిన బండి తిమ్మప్ప నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ నాయకత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాపు జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఆదర్శాలు, ఆశయాలకు అనుగుణంగా యువతను సమైక్యం చేసి ముందుకు నడిపించే లక్ష్యంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు నాయకత్వం పేర్కొంది. కాపు సామాజిక వర్గ అభ్యున్నతి, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, సామాజిక చైతన్యం తేవడంతో పాటు ప్రింట్ మీడియా సహకారంతో ప్రజా సమస్యలపై పోరాడేందుకు యువతను భాగస్వాములను చేయడమే తమ ప్రధాన లక్ష్యమని జేఏసీ స్పష్టం చేసింది. తన నియామకంపై బండి తిమ్మప్ప స్పందిస్తూ.. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలు అప్పగించిన జేఏసీ నాయకత్వానికి, చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కాపు యువతకు అందుబాటులో ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని చెప్పారు. కాపు జేఏసీ బలోపేతానికి, సంఘ ఆశయాల సాధనకు పూర్తి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. బండి తిమ్మప్ప నియామకం పట్ల స్థానిక కాపు జేఏసీ నాయకులు, యువత, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
కొత్తపల్లి వండలంలోని కొత్తపల్లి, ఎర్రమఠం, గుమ్మాడాపురం, శివపురం గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిం చారు. ముందుగా శ్రీకృష్ణుణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం యువకులు ఉత్సాహంగా ఉట్టికొడుతూ సందడి చేశారు. సాయంత్రం వీధుల వెంట కృష్ణనుని విగ్రహాలను ఊరేగించారు. ఈకార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు.




04 page 6_04 page 6.qxd 05-09-2026 AM 12:08 Page 1



# రైతుకు న్యాయం జరిగేది ఎప్పుడు?

**: సర్వేలతో కాలయాపన చేస్తున్నారా..?**
**: రిటైర్డ్ వీఆర్వో భూ సర్వేలో పాల్గొనడంపై గ్రామస్తుల అనుమానాలు**

**సి. బెళగల్, సెప్టెంబర్ 4 ప్రభాత వార్త:**
సి బెళగల్ మండలంము తిమ్మం దొడ్డి గ్రామానికి చెందిన బాధిత రైతు గొల్ల వీరభద్రుడి భూ సమస్య గత 15 ఏళ్లుగా పరిష్కారం కాకపోవడంతో ఆయన కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. న్యాయం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆయన వాపోతున్నారు. 2009 భారీ వరదల అనంతరం పునరావాస చర్యల్లో భాగంగా ప్రభుత్వం భూములను సేకరించినట్లు బాధిత రైతు తెలిపారు. తనకు చెందిన సర్వే నంబర్ 131/1లోని మొత్తం 75 సెంట్ల భూమిలో కేవలం 22 సెంట్లకు మాత్రమే పరిహారం అందిందని, మిగిలిన 53 సెంట్ల భూమికి పరిహారం చెల్లించకుండానే ఇళ్ల స్థలాల కోసం కేటాయించారని ఆయన ఆరోపించారు. ఫిర్యాదు చేసిన ప్రతిసారీ అధికారులు భూ సర్వేలు నిర్వహిస్తున్నప్పటికీ, వాటి అనంతరం స్పష్టమైన నివేదిక లేదా తుది పరిష్కారం చూపడం లేదని వీరభద్రుడు ఆరోపిస్తున్నారు. సర్వేల పేరుతో కాలయాపన జరుగుతోందే తప్ప తనకు రావాల్సిన పరిహారం విషయంలో నిర్ణయం తీసుకోవడం లేదని తెలిపారు. మరోవైపు, ఇటీవల పదవీ విరమణ చేసిన వీఆర్వో కూడా సెప్టెంబర్ 4న తిమ్మం దొడ్డి గ్రామంలో జరిగిన భూ సర్వేలో పాల్గొనడంపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. పదవీ విరమణ చేసిన వ్యక్తి అధికారిక సర్వేలో ఏ హోదాలో పాల్గొన్నారో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.15 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భూ సమస్యపై జిల్లా రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, పాత రికార్డులు,



పరిహారం వివరాలు, సర్వే నివేదికలను పరిశీలించి బాధిత రైతుకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.15 ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం.. సర్వేలు జరుగుతున్నాయి.. కానీ న్యాయం మాత్రం కనిపించడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి మా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి" అని బాధిత రైతు గొల్ల వీరభద్రుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# యనకండ్లలో.. ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**: శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని యనకండ్ల గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద



సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల పోలీసుల స్పందన.. :



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 4,ప్రభాతవార్త**
ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం వారణాసి జిల్లా చీకియ చందోలి గ్రామానికి చెందిన సత్యంపాండే అన్‌లైన్‌లో మోటారుకు కొనుగోలు చేసేందుకు ముందుకు 30వేలు జమ చేయగా మిగతాసొమ్ము చెల్లించి బైకు తీసుకెల్లాలి, అయితే బాషా రాక పోవడము పంచితీ పోలీసుల వరకు చేరింది. దీనితో సిఐ హనుమంతునాయక్ చాకచక్యముతో సమస్యను పరిస్కరించడము కోవెలకుంట్ల పోలీసలు శబాస్‌అంటున్నారు. పూర్తి వివారలోకి వెళ్లితే ఉత్తర ప్రదేశ్‌కు వారణాసి జిల్లాకు చెందినన సత్యం పాండే టివియస్ రేడిర్ మోటరుబూకు కొనుగోలు చేసేందుకు నంద్యాల జిల్లా సంజామల మండలంఅల్వకొండ గ్రామానికి చెందిన గిరివుశేనితో పోన్ ద్వారా సంప్రదించారు. మోటారుబూకు దర రూ 40000 గా నిర్ణయించుకుని సత్యం పాండే ఇప్పటికే రూ 30000 పోన్‌పే ద్వారా చెల్లించాడు. మిగిలిన రూ 10000 చెల్లిస్తే వాహనాన్ని ట్రాన్పుసోర్టు ద్వారా పంపాలని కొరగా వుశేని మరో రూ 20000 చెల్లించాలని చెప్పడముతోసత్యం పాండే జిల్లా యస్‌పి కార్యాలయాన్ని పోన్ ద్వారా సంద్రించారు. వెంటనే స్పందించిన జిల్లా యస్‌పి సునీల్‌ఫేరాన్‌కోవెలకుంట్ల సిఐ హనుమంతునాయక్, సంజామల యస్‌ఐరమణయ్యకు అదేశాలు జారీ చేశారు దీనితో రంగ ప్రవేషము చేసిన సిఐ హనుమంతునాయక్ వుశేనితో మాట్లాడి వెంటనే సమస్యను పరిస్కరించి సత్యంపాండే ద్వారా రూ 10000 ఇప్పంచి మోటారు బైకును స్వాదీనము చేయించారు. దీనితో కోవెలకుంట్లపోలీసుల పనితీరు శబాష్ అంటున్నారు. నెటిజన్‌లు

## వైసిపి మంచి నీటి పోరాటంతో దిగి వచ్చిన ప్రభుత్వం



**నంద్యాల, సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి :**
జిల్లాలో ఉన్న రైతుల సంక్షేమంల కోరిన నంద్యాల మాజీ యంయల్ఎశిల్పారవిచంద్రికశోరురెడ్డి, శిల్పా చక్రపానిరెడ్డిలు చేసిన మంచి పోరాటమునకు ప్రభుత్వం దిగి వచ్చ కెసిక నీటిని విడుదల చేసిందివైసిపి నంద్యాల పార్టి నాయకులు అంటున్నారు. ఈ నెల 1వ తేదిన వైసిపి మాజీ యంయల్ఎలు తండ్రికుమారుదు కలిసి వెలుగోదుముట్టడికి పిలుపు ఇవ్వముతో రెండు నియోజక వర్గాల నుండి వైసిపి నాయకులు రైతులుప్రజాసంఘులు బారీ సంఖ్యలో ముట్టడి కార్యక్రమములో పాల్గొన్నారు. దీనితో ప్రభుత్వం వారిని వెలుగోదు వరకు చేరుకోకుండానేబండిఅత్మకూరు వద్దనే నిలిపి వేసింది. దీనితో అక్కడ నాడు వైసిపి శ్రేణులకు పోలీసులకు బారీగా వివాదము చోటు చేసుకుంది. దీనితో 2త వతేదిన ప్రభుత్వం తరుపున మంత్రులు శాసన సభ్యులు హుట హుటిన అమరావతి చేరుకుని మంతనాలు చేసి ఎట్టకేలకు నీటిని విడుల చేశారని వైసిపి శ్రేణులు అంటున్నారు. అలాగే తెలుగుగంగకు కూడా నీటిని విడుదల చేసిన కూడ అక్కడక్కడ ఒగుడ్ల పడటము గంగకు నీరు రావడము అలశ్యము అవుతుంది. మొత్తం మీద వైసిపి పార్టి నీటి పోరాటము చేయడముతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని పార్టి శ్రేణులు అంటున్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– సీఐ రవిశంకర్‌రెడ్డి**



**హాలహర్వి, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన హాలహర్విలో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. అలా చెప్పడం వల్ల మీ బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు మాయమవుతుందన్నారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు, పోలీసులు గోవర్ధన్, వీరారెడ్డి, అశోక్, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాటి సర్దాపురమే.. నేటి వెంకటాపురం..!

**: శ్రీ గుంటిరంగ స్వామి రథోత్సవానికి ముస్తాబైన వెంకటాపురం**
**: శ్రావణ మాసం చివరి శనివారం కన్నుల పండువగా రథోత్సవం**



**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :**
:కొలిచే వారికి కొంగుబంగారం.. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారు దేవుడు.. కులమతాలకు అతీతంగా భక్తుల ఆరాధనలు అందుకుంటున్న శ్రీ గుంటిరంగ స్వామి రథోత్సవానికి వెంకటాపురం కాలనీ ముస్తాబవుతోంది. శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా ఈ నెల 5వ తేదీన శ్రీ గుంటిరంగ స్వామి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, యువత, భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏటా జరిగే ఈ రథోత్సవానికి ఎమ్మిగనూరు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. భక్తిశ్రద్ధలతో జరిగే ఈ వేడుక వెంకటాపురం ప్రాంతంలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతుంది.

**భక్తి.. సంప్రదాయం.. సంబరం..!**
రథోత్సవం సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు, రథోత్సవం, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యువత ఆధ్వర్యంలో జరిగే కోలాటం తదితర కార్యక్రమాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సైతం గ్రామ పెద్దలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపడుతున్నారు.

**శ్రావణ మాసంలో ప్రత్యేక ఆచారం..!**
వెంకటాపురం కాలనీలో శ్రావణ మాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. శ్రావణ మాసం మొదటి శనివారం రోజున కాలనీ నుంచి సుమారు 800 మందికి పైగా భక్తులు తుంగభద్ర నదికి వెళ్లి పవిత్ర జలాలను తీసుకువస్తారు. అనంతరం ఆ జలాలతో శ్రీ గుంటిరంగ స్వామివారికి జలాభిషేకం నిర్వహిస్తారు. స్వామివారికి జలాభిషేకం చేస్తే గ్రామానికి మంచి జరుగుతుందని, రైతుల పంటలు సమృద్ధిగా పండుతాయని భక్తుల విశ్వాసం. అంతేకాకుండా గ్రామంలో కొలువైన ఇతర దేవతామూర్తులకు సైతం పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

**నాటి సర్దాపురం.. నేటి వెంకటాపురం..!**
వెంకటాపురం కాలనీకి సంబంధించిన చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యం కూడా ఆసక్తికరంగా ఉంది. స్థానికుల కథనం ప్రకారం పూర్వం ఈ ప్రాంతాన్ని సర్దాపురంగా పిలిచేవారు. అప్పట్లో గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు ప్రతిరోజూ కట్టెల కోసం అడవికి వెళ్లేది. ఒకరోజు ఆమెకు అడవిలో ఓ సర్పం సంచరిస్తున్న జాడ కనిపించింది. ఆ జాడను గమనిస్తూ వెళ్లిన ఆమెకు ఓ కొండచాటు వద్ద ఆసక్తికరమైన దృశ్యం కనిపించింది. బండరాయిపై శ్రీ గుంటిరంగ స్వామివారు నిద్రిస్తున్న సమయంలో ఓ సర్పం స్వామివారికి నీడనిచ్చి సేదతీరుస్తున్నట్లు ఆమె చూసినట్లు స్థానికుల విశ్వాసం. ఈ విషయాన్ని ఆమె గ్రామస్థులకు తెలియజేయడంతో ఊరి పెద్దలు, ప్రజలు అక్కడికి వెళ్లి పరిశీలించారు. బండరాయిపై స్వామివారి ప్రతిరూపం కనిపించిందని భావించిన గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో అక్కడ చిన్న ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రతి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కాలక్రమేణా సర్దాపురం గ్రామ ప్రజలు స్వామివారి సన్నిధికి చేరుకుని అక్కడే నివాసం ఏర్పరచుకున్నారని, అనంతరం ఆ ప్రాంతానికి వెంకటాపురంగా నామకరణం జరిగిందని స్థానికుల కథనం.

**దశాబ్దాలుగా..అదే భక్తి.. అదే సంప్రదాయం..!**
తరాలు మారినా శ్రీ గుంటిరంగ స్వామిపై భక్తుల విశ్వాసం మాత్రం కొనసాగుతూనే ఉంది. ప్రతి శ్రావణ మాసంలో జరిగే పూజలు, జలాభిషేకాలు, రథోత్సవం ద్వారా పాత సంప్రదాయాలను నేటి తరం కొనసాగిస్తోంది. ఈ ఏడాది కూడా రథోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో వెంకటాపురంలో పండుగ వాతావరణం నెలకొంది. స్వామివారి రథం కదిలే వేళ భక్తుల గోవింద.. గోవింద ధ్వానాలతో వెంకటాపురం మారుమోగనుంది.



# వేదావతికి పరిపాలనా అనుమతులు అభినందనీయం

**– రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;**
కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రయోజనాల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వేదావతి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా ఆమోదం తెలుపుతూ జీవో ఆర్‌టీ నం.497 జారీ చేయడం పట్ల రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో కరువును శాశ్వతంగా నివారించి, రైతులకు సాగునీరు అందించడంతో పాటు వలసలను తగ్గించాలనే లక్ష్యంతో 2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.1,799.80 కోట్ల అంచనా వ్యయంతో వేదావతి ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురయ్యిందని



మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేదావతి ప్రాజెక్టును ప్రాధాన్యతా క్రమంలో చేర్చి ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.1942.80 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం అభినందనీయమన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల్లో సుమారు 80 వేల ఎకరాలకు సాగునీరు, 196 గ్రామాలకు తాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఆస్పరి సంజీవని గ్రామసభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వేదావతి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబునాయుడికి కర్నూలు జిల్లా ప్రజల తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వేదావతి ప్రాజెక్టు పూర్తయితే కర్నూలు పశ్చిమ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుడు సుధాకర్ రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**నంద్యాల సీటీ సెప్టెంబర్ 4ప్రభాతవార్త ;**
నంద్యాలలోని ఇ.ఎస్.సి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫిజిక్స్ (భౌతికశాస్త్ర) అధ్యాపకుడిగా సేవలందిస్తున్న డాక్టర్ కేతం సుధాకర్ రెడ్డి రాష్ట్ర స్థాయి "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి" ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.1986న నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం పెండెకల్లు గ్రామంలో శ్రీ కె. రామతిమ్మారెడ్డి, శ్రీమతి కె. రంగమ్మ దంపతులకు జన్మించారు. 7వ తరగతి వరకు పెండెకల్లు గ్రామంలో, 8 నుండి 10వ తరగతి వరకు తక్కశిల జెడ్పీహెచ్ఎస్‌లో చదివారు. కర్నూలులోని కోల్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్, ఉస్మానియా డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. రాయలసీమ యూనివర్సిటీ నుండి పి.జి మరియు పిహెచ్.డి పట్టాలను పొందారు. 2013న కర్నూలులోని



ఎస్‌జిపిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఫిజిక్స్ లెక్చరర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2022న నంద్యాలలోని ఇ.ఎస్.సి. ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు బదిలీపై వచ్చి ప్రస్తుతం ఇక్కడే సేవలందిస్తున్నారు. నిరంతరం అత్యుత్తమ వార్షిక పరీక్షా ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర వహించారు. ఎస్‌బిటిఇటి విద్యార్థుల కోసం పాఠ్యపుస్తక రచయితగా వ్యవహరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు ఉచితంగా ఖిపాలిసెట్ఖి కోచింగ్ అందించారు. కళాశాల మరియు సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలలో ఎల్లప్పుడూ చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు డాక్టర్ సుధాకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటింటికి టిడిపి...

**చాగలమర్రి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
చాగలమర్రి పట్టణం 3వ వార్డులో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టిడిపి నాయకులు శుక్రవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఈ సందర్భంగా 212 బూతు ఇన్‌చార్జ్, టిడిపి నాయకులు



ఆవుల ప్రతాప్ ఇంటింటికీ వెళ్లి.. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దనరసింహారెడ్డి, చిన్ననరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేష్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## కృష్ణునుని విగ్రహానికి పూజలు చేస్తున్న త్రైతసిద్ధాంత దివ్య శిస్సులు



**నంద్యాల, సెప్టెంబరు, 4, ప్రభాతవార్తప్రతినిధి :**
శ్రీకృష్ణాష్టిమి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వైష్ణవ దేవాలయాల్లోఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రైతి సిద్ధాంతదివ్య శిస్సులు జిల్లావ్యాప్తంగా శ్రీకృష్ణునుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు ఇందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని జిసిఆర్‌సూర్యనారాయణరెడ్డి ఇంటి అవరణంలో త్రైతిసిద్ధాంత మండల అద్యక్షులు డాక్టరు జనార్దన్ సారధ్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు అనంతరము ఉదయం 9.30నిమిషాలకు వెంకరామిరెడ్డి నేతృత్వంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు వారి అద్వర్యంలోఈ నెల 8వ తేది వరకు నిర్వహించి అనంతరము 8వ తేది విగ్రహనికి ఊరేగించి అనంతరము వివిద కార్యక్రమాలు చేపట్టానున్నారు. అలాగే కోవెలకుంట్ల పట్టణంలోని పాత శివాలయంలో వద్ద బనగానపల్లె కాంగ్రెస్ పార్టి ఇంచార్జి గూటం బాలుయాదవ్ సారధ్యంలో పల్లకీసేవ చేపట్టారు. అనంతరము స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో ఉట్టి సేవ కార్యక్రమము అలాగే అన్నదాన కార్యక్రమునిర్వహించారు. అలాగే స్థానిక పాండురంగస్వామి దేవాలయంలో కృష్ణాష్టిమి వేడుకలు చేపట్టారు. అలాగేనంద్యాల పట్టణంలోని వివిద దేవాలయంలో కృష్ణాష్టిమి వేడుకలు అత్యంత వైభవముగానిర్వహించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో కృష్ణమ్మ



**ఆదోని సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్ సమీపంలోని శ్రీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కృష్ణమ్మ ప్రజలందరి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాల కొండప్ప, బసవరాజు, కృష్ణ, వీరేశ్, బిమ్మిలింగప్పా, టీడీపీ నాయకులు సాదిక్ వలి, మల్లికార్జున, నాగరాజు, భాస్కర్, లక్ష్మీనారాయణ, చంద్ర, భరత్, మునిస్వామి, ఉపేంద్ర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి దూరి 4 తులాల బంగారు చైన్ అపహరన

**సి. బెళగల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



సి. బెళగల్ మండలంలోని సంఘాల గ్రామానికి చెందిన సంజీవమ్మ ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి దూరి ఆమె మెడలో ఉన్న సుమారు 4 తులాల బంగారు చైన్‌ను దోచుకుని పరారైన ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, నిన్న ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇంట్లోకి ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు సంజీవమ్మ మెడలో ఉన్న బంగారు చైన్‌ను అపహరించి వెళ్లినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై బాధితురాలు స్థానిక సి. బెళగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి పాల్పడిన వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లుఎస్ ఐ వేణుగోపాల్ రాజుతెలిపారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**పాములపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
పాములపాడు మండలం భానుముక్కల టర్నింగ్ సమీపంలో 340సీ జాతీయ రమదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండలం సిద్దపల్లె గ్రామానికి చెందిన ధర్మేంద్ర మోటార్ సైకిల్‌పై ఆత మ్కూరు వైపు వెళ్తుండగా అదుపు తప్పి బైకు బోల్తాపడడంతో తీవ్రగాయాలు కాగ 108 వాహనం ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రధమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

## పల్లె నిద్ర ప్రజలకు భరోసా ఇస్వీ ఎస్ఐ మహేష్ కుమార్

**దోని రూరల్,సెప్టెంబర్ 4, ప్రభత వార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖలో పల్లె నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఇస్వీ ఎస్ఐ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని ఇస్వీ గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక డిఎస్పి ఆధ్వర్యంలో ఎస్ఐ మహేష్ కుమార్ పల్లెనిద్ర కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ పల్లెనిద్ర ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా గొడవలు పడకుండా శాంతియుతంగా గ్రామాలలో అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఎవరు కూడా గొడవలు పడరాదని తెలిపారు. అదేవిధంగా సైబర్ మోసాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మరి ముఖ్యంగా మహిళల భద్రత గురించి ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రతిభా గల మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామస్తులు మధ్య పల్లె నిద్రలో అక్కడే బస చేశారు.. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.